పత్రికాప్రకటన కాకినాడ డిసెంబరు 31, 2019.

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్నప్రతి పథకానికి సంబంధించి నియమ నిబంధనలు, అర్హత వివరాలతో పాటు లబ్ధిదారుల జాబితాను ప్రతి గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని జాయింట్ కలక్టర్ -2 జి.రాజకుమారి అధికారులకు సూచించారు. మంగళవారం అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలక్టర్ కార్యాలయం నుండి జాయింట్ కలక్టర్ -2 రాజకుమారి, ఇతర జిల్లా అధికారులు హాజరైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివిధ పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక పూర్తిఅయిన వెంటనే లబ్ధిదారుల జాబితాను ప్రతి గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. ప్రచురించిన జాబితాపై గ్రామ సభలు నిర్వహించి సోషల్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. నవశకం, హౌసైడ్స్, పింఛన్లు ఈ మూడు అంశాలపైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన దృష్టి పెట్టినట్లు ఆమె తెలిపారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి కొత్త పింఛన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా కొత్త రేషన్ కార్డులు సంబంధించి సోషల్ ఆడిట్ పూర్తి చేసుకుని జాబితాను ప్రదర్శించాలన్నారు. ఆరోగ్యశ్రీ, అమ్మఒడి పథకాలకు సంబంధించి వచ్చే సంక్రాంతి నాటికి లబ్ధిదారుల జాబితా ప్రదర్శన పూర్తి కావాలన్నారు. ఫిబ్రవరి నెల నుండి కేన్సర్ బాధితులకు పూర్తి వైద్య సహయం అందించనున్నట్లు జెసి తెలిపారు. జిల్లాలో నూతన సబ్ సెంటర్ల నిర్మాణానికి సంబంధించి పెండింగ్ వివరాలు జనవరి 6వ తేదీ లోపు పంపించాలన్నారు. జనవరి 9వ తేదీన ప్రారంభం కానున్న అమ్మఒడి పథకం ద్వారా జిల్లాలో 6,65,670 మంది విద్యార్థులను మొదటి ధపాగా గుర్తించడం జరిగిందన్నారు. జనవరి 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రతి పాఠశాలల్లో అమ్మఒడి పథకం, మధ్యహ్న భోజనంలో మార్పులు, ఇంగ్లీషు మీడియం మరియు ఉపాధ్యాయుల శిక్షణ, నాడు-నేడు పథకాల సంబంధించి వివిధ అంశాలపై ఈ నాలుగు రోజుల పాటు విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు పేరెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించి విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయాల అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు, రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. దీనితో పాటు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించే విధంగా వర్కు షాపులు నిర్వహించనున్నారన్నారు. పేదలందరికి ఇళ్ల పంపిణీ పథకం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న దృష్ట్యా హౌసైడ్స్ కు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించి సోషల్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఇంటి వద్దకే ఇసుక పంపిణీ సంబంధించి జనవరి 2వ తేదీ నుండి పైలెట్ ప్రోజెక్ట్ గా కృష్ణ జిల్లాలో సి.ఎమ్ ప్రారంభించి అనంతరం మిగతా జిల్లాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయాల్లో ఇంటర్ నెట్, టెలిఫోన్, కరెంట్, కంప్యూటర్ వంటి సౌకర్యాలు త్వరితగతిన సమకూర్చుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, డిఎమ్ అండ్ హెచ్ఓ బి.సత్యసుశీల, అగ్రికల్చర్ జెడి కె.ఎస్.వి. ప్రసాద్, ఎస్.సి, బిసి కార్పోరేషన్ ఇడి లు జి.సునీత, ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, ఇతర వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)